
కొత్త డాక్టర్లు పేషంట్లకోసం ఎదురుచూసే కాలంలో వారి మానసిక సంఘర్షణలోని విషాదాన్ని చిత్రించే చిన్న రచన.

# వర్షం

దమ్ము శ్రీనివాసబాబు




అడుగుల చప్పుడు దగ్గరగా వినిపించింది.

ఆ చప్పుడు దగ్గరవుతున్నట్టనిపించగానే చదువుతున్న పెడియాట్రిక్స్ బుక్ ను పక్కన పెట్టి మెడలో స్టెత్ సరిచేసుకొని-

"అమ్మయ్య! క్లినిక్ తెరిచిన గంట తరువాతైనా పేషంట్లెవరో వస్తున్నందుకు నన్ను నేను అభినందించుకోవాలి" అనుకున్నాడు డాక్టర్ శ్యామ్.

క్లినిక్ లోకే వచ్చాయి రెండు పాదాలు. సంతోషించాడు డాక్టర్ శ్యామ్.

కర్టెన్ వెనక ఆగాయి ఆ పాదాలు.

"ప్లీజ్! కమిన్" అన్నాడు అలవాటు ప్రకారం. పేషంటుగా వచ్చిన వాళ్ళకు — కూలీ నాలీ చేసుకునే వాళ్ళకు - యింగ్లీషు అర్థం అవుతుందా కాదా అన్న ఆలోచన ఆ సమయంలో రాదతనికి.

"నమస్తే డాక్టర్ సాబ్! టేం—అతని భాషలో టైం ఎంతయింది?" కర్టెన్ యివతలికొచ్చి అడిగాడు ఆ పాదాల శాస్త్రీ.

"ఏడు గంటలయింది. ఆరోగ్యం బాగా లేదా? వచ్చి కూర్చో" అంటూ పేషంట్ల కోసం కేటాయించిన స్టూలునుచూపించాడు.

"నాకు బీమారీ ఏమీ లేద్సార్. యింటికి పోతూ టేమెంతయిందో తెలుసుకుపోదామని యిటొచ్చినా పోయెస్తా సార్ నమస్తే" అనడం. కర్టెన్ అవతలికి. అటు నుంచి క్లినిక్ బయటికి ఆ పాదాలు నడిచి వెళ్ళడం వెంట వెంటనే జరిగిపోయాయి.

"ఇడియట్! పేషంటేమోనన్న టెన్షన్ పెంచి నీరుకారిపోయేలా చేశాడు! టైం కనుక్కుందామని వచ్చాడట. టైం. యిదేం టైం ఆఫీసనుకున్నాడో ఏమో" అంటూ తన ఆశనలా నిర్దాక్షిణ్యంగా తుంచేసి వెళ్ళిపోయిన ఆ శాస్త్రీ మీద తెగ మండిపోయాడు శ్యామ్.

నగరం నట్ట నడిబొడ్డులో బీదా బిక్కీ ఉన్నచోట ఆరు నెలల క్రితం క్లినిక్ తెరిచాడు డాక్టర్ శ్యామ్. చదువుకొంటున్న రోజుల్లో— కనీస వైద్యసౌకర్యాలకు నోచుకోని పేదవాళ్ళకు సేవచేసి తీరాలన్న కోరిక హిమాలయాల నెక్కితీరాలన్న టెన్సింగ్ నార్కే పట్టుదలంత గాఢంగా ఉండడంతో రెండు నెలలు సర్వేచేసి. అంతకు ముందు డాక్టరెవరూలేని ఈ ప్రాంతాన్ని— కాంపిటీషన్ భయం అని గిట్టనివాళ్ళనుకుంటే నష్టమేమీ లేదనుకొని — ఎన్నుకున్నాడు.

క్లినిక్ తెరుస్తున్న శుభ సమయంలో శుభాకాంక్షలు. శుభాశీస్సులు అందించమని పిలిచిన వాళ్ళలో ఒక శకున పక్షి "శుభం పలకరా" అంటే ఏదో అవాకులు పేలినట్టు స్వీట్ తింటూ.

"కనీసం రెండు మూడు నెలల ఇంటి బాడుగను ఈ ఖర్చులతో బాటు రిజర్వ్ లో ఉంచావా గురో!" అన్నాడు.

జోక్ గా ఉందని అందరూ నవ్వారు. డాక్టర్ శ్యామూ నవ్వాడు వాడిమీద గొంతుదాకా కోపం వచ్చినా నలుగురితో బాటు నవ్వాలిగదా అని.

ఇనాక్యులేషన్ అయిన మరుసటి వారం రోజుల్లోనూ - అంతకు ముందుదాకా స్థిర నివాసం ఏర్పరచుకున్న ఈగల్ని. దోమల్ని నయానో. భయానో - ఫ్యాన్ వేసి. చేత్తో తోలి. అనివార్య పరిస్థితుల్లో చంపి - వాటి జనాభాను తగ్గించి. యికమీద వీటిని తోలే పరిస్థితి రాదుకదా అని హాయిగా గాలి పీల్చుకున్నాడు.

మరుసటి వారం ముక్కుతూ. మూలుగుతూ వచ్చిన ముసలి పేషంటును తన క్లినిక్ లో చూడగానే పేషంట్ల మీద నమ్మకం పోగొట్టుకున్న తన తొందరపాటుకు ప్రజలమీద నమ్మకం పోగొట్టుకుని ఓడిపోయిన రాజకీయ నాయకుడిలా తనను తాను మందలించుకున్నాడు.




నవ్వును పులుముకున్న తన ముఖం పన్నెండంగుళాల వ్యాసం కలిగిన ప్రొద్దు తిరుగుడు పువ్వులా తనకే అనిపించగా, ఎంతో ఉత్సాహంతో రోగి యోగక్షేమాలు కనుక్కొని సిస్టమాటిక్‌గా శరీరంలోని అన్ని సిస్టమ్స్‌నూ పరీక్షచేసి ఒక ఇంజక్షనూ, మూడు రకాల మాత్రలు, నీళ్ళు తక్కువగా కలిపిన మిక్స్చర్—మొదటి పేషంటు కదా అని ఎక్కువగా డైల్యూట్ చేయడం బాగుండదని తన మనసుకు నచ్చ చెప్పుకొని—ఇచ్చాడు.

"ఎంతియ్యాలి సార్:" ముసలిపేషంటు వెంట వచ్చిన పడుచు కుర్రాడు అడిగాడు.

"మూడు రూపాయలు" అన్నాడు డాక్టర్ శ్యామ్

"నేను చేసిన పరీక్షలకు, ఇచ్చిన మందులకు ఇది చాలా తక్కువోయ్. ఏదో యిలాంటి పేదవాళ్ళకోసమే గనుక యింత తక్కువ ఫీజు తీసుకుంటున్నాను. నాలో ఎంత సేవాగుణమో చూడు" అన్నట్టు గర్వంగా కూడా చూశాడు డాక్టర్ శ్యామ్.

"మూడ్రూపాయలా?" షాక్ తిన్నట్టు అడిగాడా కుర్రాడు. "సార్! మా బస్తీలో యోగయ్య డాక్టరు సూది, గోళీలు, మందు యిచ్చి రూపాయిన్నరే తీసుకుంటాడు సార్. ఆయన లేడనే మీ దగ్గరికొచ్చాం. పేదవాళ్ళం అంత యిచ్చుకోలేంసార్. నా కూలీ పైసలు ఈ రెండ్రూపాయలే. ఉంచుకోండి సార్" అన్నాడు కుర్రాడు.

డాక్టర్ శ్యామ్ మనస్సు చివుక్కుమంది. లోపలి మనిషి లేచాడు. "ఈ రోజు ఆ అబ్బాయి సంపాదించుకున్న ఆ రెండ్రూపాయలూ నువే తీసేసుకుంటే వాళ్ళింట్లో మిగతా వాళ్ళందరి ఆకలి ఎలా తీరుస్తాడు? ఆ పేషంటుకు బ్రెడ్ ఎలా కొనిస్తాడు?" అన్నాడు.

"చూడు, ఆ రెండ్రూపాయలూ తీసుకెళ్ళు. ఉన్నప్పుడే తెచ్చివ్వు" అన్నాడు డాక్టర్ శ్యామ్.

ఆశ్చర్యంగా చూశాడు కుర్రాడు. డాక్టరు నిజంగా అంటున్నాడో, నిష్ఠూరంగా అంటున్నాడో అర్థం చేసుకోలేక కాసేపు తటపటాయించి—

"నమస్తేసార్, నమస్తే. నమస్తేసార్" అని ముచ్చటగా మూడుసార్లని, ఆ రెండ్రూపాయలూ జేబులో వేసుకొని, ముసలి పేషంటును వెంటబెట్టుకొని వెళ్ళిపోయాడు.

"పూర్ కంట్రీ, పూర్ లొకాలిటీ, పూర్ పేషంట్స్" అనుకుంటూ, ఉసూరుమంటూ తనసీట్లో జారగిలబడ్డాడు డాక్టర్ శ్యామ్.

చూస్తుండగానే నెలరోజులు ఇట్టే గడిచిపోయాయి. అడపాదడపా వచ్చిన పేషంట్ల వల్ల వచ్చిన డబ్బు మందులకే సరిపోలేదు.

"పాతికేళ్ళ వయసుదాకా, దాదాపు పాతికవేలు ఖర్చుపెట్టి చదివించి నీకు నీవుగా బ్రతగ్గల స్థితి కల్పించామని బరువు తీర్చుకున్నామనుకున్న అమ్మా, నాన్నగార్లకు మళ్ళీ బరువు నయ్యానే" అనుకున్నాడు డాక్టర్ శ్యామ్ క్లినిక్ బాడుగ యివ్వాల్సి వచ్చిన రోజున.

"నమస్తే సార్!" అన్న పిలుపుతో—టైం అడిగిపోయిన శాల్తీని తిట్టుకొని గతాన్నొకసారి చూచాయగా గుర్తుచేసుకుంటున్న డాక్టర్ శ్యామ్ ఉలిక్కిపడి-

"నమస్తే.. నమస్తే.. ఓ: మీరా? రండి సోమయ్యగారూ, కూర్చోండి" అన్నాడు.

సోమయ్య క్లినిక్ సొంతదారు. పరామర్శ చేసినట్టు చేసి బాకీ పడ్డ రెండు నెలల అద్దె గుర్తు చేయడానికొచ్చాడు.

"ఎలా ఉంది మీ ఆరోగ్యం? మీ ఇంట్లో అంతా కులాసాయే కదా:" అన్నాడు తెచ్చిపెట్టుకున్న నవ్వుతో.

"బాడుగ సంగతి మాట్లాడకుండా ఆరోగ్యం గురించి అడుగుతున్నాడు. ఈ డాక్టర్ ఈ నెల కూడా బాడుగ ఇచ్చేట్టులేడు" అని మనసులో తిట్టుకుంటూ—

"మీరుండగా మా ఆరోగ్యాలకేం సార్" అన్నాడు సోమయ్య.

"అమ్మమ్మా! మీరలా తీసిపారేయకండి. మీతవలే హైపర్ సెన్సివ్ పేషంట్-

(5000/- ఆకర్షణీయమైన బహుమతి గెలవండి)

నూతన సంవత్సరపు బంపర్ ఆఫర్ ఎంట్రీ ఫీజు లేదు.

బహుమతులు : వాచ్, కెమేరా, టేప్‌రికార్డర్, రికార్డ్ ప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్‌లలో ఒక బహుమతి. కన్సొలేషన్ బహుమతి : అమెరికన్ డిజైన్ చీరె ధర రు. 120/-లో సగం ధర. మొదటి బహుమతి ఇతరవాటితో వేరుగావున్న దానికి ఇవ్వబడును. అదేవిధంగా వున్నదానికి కన్సొలేషన్ బహుమతి ఇవ్వబడును. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం న్యాయమైనది మరియు చట్టబద్ధమైనది.

| | | | |
|---|---|---|---|
| 12 | 17 | 10 | 15 |
| 21 | 6 | 19 | 8 |
| 14 | 13 | 16 | 11 |
| 7 | 18 | 9 | 20 |

నిబంధనలు : తెల్లకాగితముపై పదహారు గడులను నమూనాలోవున్న విధంగా తయారుచేసి 7 నుండి 22 వరకుగల అంకెలను ఒకసారి మాత్రమే వాడి మొత్తం 58 రావలయును. 2. బహుమతి గెలిచిన వారికి పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. 3. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మా కార్యాలయమునకు మొదటగా చేరిన ఎంట్రీకు స్పెషల్ బహుమతిగా సహాయమునకు 54 రు.101/- నగదు ఇవ్వబడును. 5. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి. వివాదములు అలీఘర్ జ్యూరిస్‌డిక్షన్‌లో మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 24-1-78

ATLAS TEXTILES (AJV-58) P. B. No. 95, ALIGARH-202001.

సోమయ్యకు అర్థంకాదని తెలుసు - అప్పుడప్పుడు వస్తుండరండి. చెకప్ చేసి మందులు వ్రాసిస్తాను" అన్నాడు.

"నెలకోసారి యింటి బాడుగకోసం వస్తేనే ఒళ్ళంతా తేళ్ళు, జెర్రులు పాకినట్టుంటుంది. మాటవరసకన్నానుకదా అని మాటిమాటికివస్తే ఆ ఎలర్జీ తప్పుకోవడమెలా?" అని మనసులో తినుకున్నాడు.

"చెకప్ చేస్తానని బాడుగలో మినహాయించుకునేట్టున్నాడు-డాక్టరు గట్టిపిండమే" అని మనసులో అనుకుని—"అలాగే సార్! అంతకంటేనా?" అన్నాడు నవ్వుతూ.

"చల్లకొచ్చి ముంత దాస్తున్నాడు. బాడుగ కోసమే వచ్చుంటాడు. నేనే కదుషతాను" అనుకొని—

---


# మీరు తాగే టీ లేక కాఫీలో ఓ చెమ్చాడు, శక్తిని కూడా కలుపుకోండి





బాగా చలిగా ఉన్న రోజుల్లో మీరు తాగే టీ లేక కాఫీలో ఒకటి లేక రెండు చెమ్చాలు గ్లాక్సోజ్-డి కలుపుకోండి. తర్వాత తాగిచూడండి. నిముషాల్లో ఒంట్లో హాయిని గొప్ప చెప్పలేనన్ని శక్తిని కలిగి ఉంటారు. మీలో మళ్ళీ హుషారు. శక్తి...

గ్లాక్సోజ్-డి కొనండి. ఎంతో మేలైన గ్లూకోజ్ పౌడర్. విటమిన్-డి, కాల్షియం, ఫాస్ఫేట్లు సమృద్ధిగా గలది. గ్లాక్సోజ్-డి తయారైన కంటకి తక్షణ శక్తిని ఇచ్చేది.

**గ్లాక్సోజ్-డి® చలికాలంలో శక్తి కోసం.**

dCA/GL/51 E TEL



భావదేవరపల్లిలో బాధితులను పరామర్శిస్తున్న మదర్ థెరెసా

"పేషంట్ల దగ్గర్నుంచి రావాల్సిన డ్యూస్ ఇంకా రాలేదు. అవి రాగానే మా బాయ్‌తో నేనే పంపిస్తాను. మీరు శ్రమ తీసుకుని రానక్కర్లేదు సోమయ్యగారూ!" అన్నాడు.

"ఎంత మాట సార్! మీ దగ్గర డబ్బెక్కడికి పోతుంది! ఏదో ఇలా చూసిపోదామని వచ్చానంతే. వస్తాసార్!" అని బయటిక్కదలిన సోమయ్య ముఖంలో—"ఈ సంవత్సరం ముగిసేలోగానైనా ఈయనకు బాకీవున్న పేషంట్లు డబ్బిచ్చేనా? నా బాడుగ నా కొచ్చేనా?" అన్న సందేహం కొట్టొచ్చినట్టు కనిపించింది.

"ఒక జిగురుగాడు వదిలాడు" అని హాయిగా గాలి పీల్చుకున్నాడు డాక్టర్ శ్యామ్.

పేషంట్లు రావట్లేదు. వ్హాట్ హ్యాపెన్డ్ టు ది డిసీజెస్? డాక్టర్ల సంఖ్య, కొత్త కొత్త మందుల సంఖ్య పెరుగుతున్న కొద్ది విజృంభించాల్సిన రోగాలు పట్టిన అకాల మౌనవ్రతం చాలా యిబ్బందిని కలుగజేస్తోంది.

డాక్టర్‌లోని మనిషి కసురుకున్నాడు. "అందరి క్షేమాన్నీ కోరుకోవాల్సిన నీవు అందరూ రోగులు కావాలనుకోవడం మానవత దృష్ట్యా ఘోరం" అని వార్నింగ్ యిచ్చాడు.

"ప్చ్. నువ్వూరుకోవోయ్. డాక్టర్‌గా నా డ్యూటీ రోగాల్ని నయం చేయడం. రోగులు లేందే మరి రోగాల్ని నయం చేయడం ఎలా? నా డ్యూటీ నేను చేయాలంటే రోగాలు ఎక్కువ కావాలని కోరుకోవడంలో తప్పేమిటో నా కర్థం కావడం లేదు" అన్నాడు సంఘంలో డాక్టర్‌గా నిలదొక్కుకోవాలనుకున్న శ్యామ్.

"వర్షాల్లేవ్. పేషంట్లు లేరు" మనసులో అనుకున్నాడు..

"రోగాల్ని నయం చేద్దామనుకున్న డాక్టర్లనూ — రోగుల దగ్గర్నుంచి వచ్చే ఫీజులకోసమేనని గిట్టనివాళ్ళు అనుకుంటూనే వుంటారు గానీ వాళ్ళలో సేవాగుణాన్ని చూడరు. పంటలు పండించి దేశానికింత తిండి పెడదామనుకున్న రైతుల్నీ యీసారి వర్షాలు చాలా మోసం చేశాయి. దేశసేవ చేయడానికి అంతరాయం కలిగించాయి. అవసరానికి కురవని వెధవ్వర్షాలు" అని మనసులో కసితీరా తిట్టుకున్నాడు.

"హలో డాక్టర్ శ్యామ్!" అంటూ లోపలికొచ్చాడు డాక్టర్ సూరి.

"హలో! ఏమిట్రా అప్పుడే నీ క్లినిక్ క్లోజ్ చేశావా?" అడిగాడు శ్యామ్.

ఐదునుంచి ఎనిమిది దాకా కూర్చున్నా ఒక్క పేషంటూ రాలేదు. బోర్ కొట్టింది. క్లోజ్ చేసి వచ్చేశాను. నీ క్లినిక్ ఎలా ఉంది?" అన్నాడు సినిమా పత్రిక తీసుకొని ఎదురుగా కూర్చుంటూ.

"నాట్ బ్యాడ్. అయినా వర్షాల్లేవు కదరా! సీజన్స్ కూడా రివల్యూషన్ చేస్తున్నాయనిపిస్తోంది" అన్నాడు శ్యామ్.

"బుర్ర పని చేయడంలేదు. నీవు యిందాక మాట్లాడిన మాటలకు టీకా. తాత్పర్యాలూ అన్నీ నువే చెప్పెయ్. ఈ సినిమా పత్రిక చూస్తూ వింటాను" అన్నాడు డాక్టర్ సూరి.

"వర్షాల్లేవు. పేషంట్లు లేరు అంతే" అన్నాడు నవ్వుతూ అంతటి రామాయణాన్నీ "కట్టె కొట్టె తెచ్చె" అన్నంత బ్రీఫ్‌గా.

తమతోబాటు చదివి విదేశాలకెళ్ళి వేలకు వేలు సంపాదిస్తున్న క్లాస్‌మేట్స్‌ను గురించి కాసేపు మాట్లాడుకున్నారు.

పొరుగింటి పుల్లకూర గుర్తు చేసుకొని సంపాదనలో విదేశాలను దూరపు కొండలతో పోల్చుకొని తృప్తిపడుతున్నంతలో—

"సార్! మధ్యాహ్నం కరెంటు కట్ చేయడం కోసం కరెంటు వాళ్ళొచ్చారు. మా డాక్టర్ సాబ్ బిల్ కట్టెయ్యడాని కెళ్లాడని చెప్పాను. వెళ్ళిపోయారు" అన్నాడు బాయ్.

"కరెంట్ బిల్ సంగతే మరచిపోయాను." అని నాలుక కొరుక్కొని నవ్వి - "నీమాట నమ్మి కరెంట్ కట్ చేయకుండా వెళ్ళిన ఎలెక్ట్రిసిటీ బోర్డ్ వాళ్ళను అభినందించాలి. రేపు కట్టేస్తాను"

"మీకు రేపటిఆశైనా ఉంది. నాక్లినిక్‌లో కరెంట్ కట్ చేసి నాలుగురోజు లవుతోంది. క్యాండిల్స్ పెట్టుకొని, కళ్ళల్లో వత్తులు వేసుకుని మరీ పేషంట్ల కోసం పడిగాపులు పడుతున్నాను తెలుసా?" నవ్వుతూ సినిమా పత్రిక పేజీలు తిరగేస్తూ అన్నాడు డాక్టర్ సూరి.

"ప్రైవేట్ ప్రాక్టీషనర్ల స్థితి యింతగా దిగజారిపోవడానికి కారణం" ఆగకముందే





# శిల్పిఆర్ట్స్ గ్రీటింగ్ కార్డులు



## భక్తిరంజని కార్డులు

1. వేంకటేశ్వర స్తోత్రమాల సెట్
గిఫ్ట్ బాక్స్: రు. 24.00
9 కార్డులు: రకానికొకటి. శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతిదేవి చిత్రాలతో స్తోత్ర పాఠాలు. ఇంగ్లీషులో న్యూఇయర్ గ్రీటింగ్స్ మెసేజెస్.

2. దేవి స్తోత్రమాల గిఫ్ట్ బాక్స్ రు. 19.00
7 కార్డులు: శ్రీకామాక్షిదేవి, కనకదుర్గాదేవి చిత్రాలతో స్తోత్రపాఠాలు. ఇంగ్లీషులో న్యూ ఇయ్యర్ గ్రీటింగ్స్ మెసేజెస్

## శృంగార నాయికలు

## న్యూ ఇయర్ తెలుగు గ్రీటింగ్ కార్డులు

శృంగారనాయికల గిఫ్ట్ ప్యాక్, రు. 12.50
అష్టవిధ నాయికలలో ఒక్కొక్క నాయికకు ఒక్కొక్క కార్డు: తెలుగులో న్యూ ఇయ్యర్ గ్రీటింగ్స్ సందేశం.
న్యూఇయర్ తెలుగు ఎసార్టెడ్ సెట్:
రకానికొకటిగా 12 కార్డులు రు. 10.00

**Cards Crafts Classics**
13/1, General Patters Road
Post Box No. 2421
MADRAS-600 002, INDIA
Grams: "CARDCRAFTS"
Telephones: 812208 & 83792



## సంక్రాంతి కార్డులు

| గిఫ్ట్ ప్యాకెట్లు | రకానికొకటి చొప్పున | పోస్టేజితో సహా ధర |
|---|---|---|
| 1 సంక్రాంతి లక్ష్మి సెట్ | 6 కార్డులు | 10.50 |
| 2 మహిళల సెట్ | 9 కార్డులు | 11.25 |
| 3 యువతుల సెట్ | 9 కార్డులు | 9.25 |
| 4 సంక్రాంతి ఎసార్టెడ్ | 9 కార్డులు | 6.75 |
| గిఫ్ట్ బాక్సులు (ఎక్స్‌పోర్టు క్వాలిటీ కార్డులు) | | |
| 1 సంక్రాంతి ప్రెజెంటేషన్ సెట్ | 12 కార్డులు | 20.00 |
| 2 సంక్రాంతి ఎసార్టెడ్ ప్రెజెంటేషన్ సెట్ | 16 కార్డులు | 20.00 |

మనియార్డర్‌గాని, పోస్టల్ ఆర్డర్‌గాని పంపాలి వి.పి.పి. లేదు. డబ్బు పంపకుండా వ్రాసే ఉత్తరాలకు జవాబు ఇవ్వలేము.

ఉచితము! ఉచితము!

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC
PHARMACY (AJ)
P. o. Katri Sarai (GAYA)

బోరోక్రీమ్

ఆంటిసెప్టిక్
పర్ఫ్యూమ్డ్
క్రీమ్




ఈ ఏంటిసెప్టిక్ లేపనము ఉదయము. సాయంత్రం రాసుకొనిన ఎడల, మీ చర్మానికి పోషణ కల్గించి, మెత్తగా, మృదువుగా వుంచి, మచ్చలను మరియు అంటు రోగములను మటు మాయంచేస్తుంది. ఇది సువాసన, పూలవంటి శాఖాదనాన్ని రోజంతా మీకు కల్గిస్తుంది.

ఫార్మా మెడికో (ఇండియా) ప్రై. లి.
బొంబాయి 400060

ప్రతిచోటా దొరుకును.

డాక్టర్ క్వాక్స్. ఆర్ యమ్పీలూ. ఎట్సెట్రాలు. వాళ్ళు తెలిసీ తెలియని మందులిస్తారు. రూపాయన్నరకు మించి ఛార్జ్ చేయరు. మనం సిస్టమేటిక్ గా ట్రీట్ మెంట్ యిచ్చి ఎక్కువ ఛార్జ్ చేస్తే రావడానికి జంకుతారు."

"అఫ్ కోర్స్. అంతేగాక సకాలంలో వర్షాలు పడకపోవడం కూడారా."

"వర్షాల్లేవని బాధపడాల్సింది రైతులే కానీ - నువెందుకింతగా వర్షాల్ని గురించి వర్రీ అవుతున్నావో అర్థం కావడం లేదోయ్ వర్షాకాలంలోనే మన ప్రొఫెషన్ బిజీగా వుంటుందన్న విషయం నిజమేననుకో. మరి వర్షాలు రాని కాలంలో వచ్చే జబ్బులేమవుతున్నట్టు?"

"దేర్ ది పాయింట్ లైస్. అదేరా బుర్ర బద్దలుకొట్టుకున్నా అర్థం కావడం లేదు. రాత్రిళ్ళు నిద్రపట్టడం లేదోయ్. స్టూడెంట్ గా వున్నప్పుడే హాయిగా వుండేది. యిప్పుడన్నీ అప్పులే. మెడకల్ షాప్ వాడెప్పుడో దండయాత్ర చేస్తాడు. దాదాపు ఐదొందలు. వాట్టూడూ;"

"సార్" పిలిచాడు బోయ్.

"ఏమిటోయ్?" వాడికేసి చూడకుండానే అన్నాడు డాక్టర్ శ్యామ్.

"ఈ నెల జీతం సార్! రేషన్ కార్డులో గోధుమలు ఈ వారంతో అయిపోతున్నాయంట. మా అమ్మ అడగమంది సార్;"

"చూడు నీకు ఆకలి సరిగా లేదన్నావు కదూ! ఒక టానిక్ యిస్తాను." మిగిలిన డబ్బు రేపిస్తాను" అని అంతకు ముందు రోజున మెడికల్ రింప్రజెంటేటివ్ ఇచ్చిన శాంపిల్ ను బాయ్ కి అందించాడు.

సంతోషంతో అందుకున్నాడు బాయ్.

అంతలో ఒక తలపాగా పేషంటొచ్చాడు. రోగ నిర్ణయం. మందులివ్వడం జరిగిం తరువాత.

"కాల్మొక్తా! నీ బాంచన్దొరా! ఆవల్లేవ్ పన్లేక ఊల్లకెల్లి పట్నం కొచ్చినా. గే బీమారీ తల్గింది. కూలి పైసలొచ్చినాంక యాదుంచుకొని నీ పైసతెచ్చిస్త. కాల్మొక్తా" అంటూ చేతులు నలుపుకుంటూ నిలబడ్డాడు.

నవ్వాలో, ఏడవాలో అర్థంకాలేదు.

"సరేలే! వెళ్ళిరా" అన్నాడెలాగైతేనేం ఎవరకు.

ఆ తలపాగా వ్యక్తిలా తన అవస్థల్ని బయటకి చెప్పుకోడానికి ఆత్మాభిమానం ప్లస్. ప్రొఫెషనల్ గ్లామర్ అడ్డుపడడం గుర్తుకొచ్చి బాధగా నవ్వుకున్నాడు డాక్టర్ శ్యామ్.



మనం కోరుకున్నది మనకు లభించకపోతే మన దగ్గర వున్నవాటితోనే తృప్తిపడాలి.

—బుస్సీ

* * *

తన మాతృదేశాన్ని ప్రేమించలేని వ్యక్తి మరి ఇంక దేనినీ ప్రేమించలేడు.

—బైరన్

* * *

శాంతంగా మాట్లాడు. చేతిలో పెద్ద కర్ర పట్టుకొని వెళ్ళు; నువ్వు చాలాదూరం వెళ్ళగలవు.

—థియొడర్ రూజ్ వెల్ట్

* * *

అబద్ధాలు చెప్పేవానికి తగిన శిక్ష ఏమిటంటే అతను నిజం చెప్పినా ఎవ్వరూ నమ్మరు.

—బేబిలోనియన్ సూక్తి

* * *

బానిసత్వం తప్పుకానప్పుడు ప్రపంచంలో ఇంక ఏ తప్పు తప్పుకిందికి రాదు.

—అబ్రహాం లింకన్

* * *

వయస్సు మళ్ళిన తరువాతనే ప్రజ్ఞ అభివృద్ధి చెందుతుంది. ప్రపంచంలోకి ధైర్యంగా ముందుకు చొరబడితేనే గుణం గట్టిపడుతుంది.

—గోథె

-సేకరణ యస్. యం. లక్ష్మీదేవి

---

"మనకు మంచిరోజులొస్తాయంటావా?" పేషంట్ వెళ్ళిపోగానే సందేహంగా అడిగాడు డాక్టర్ సూరి.

"తప్పకుండా వస్తాయిరా! అన్నట్టు వచ్చే వారం శంకరమఠంలో వర్షాల కోసం యజ్ఞం చేస్తారట. ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్న మన వాళ్ళందరూ ఆ యజ్ఞానికి కాస్త ఆర్థిక సహాయం చేద్దాం. వర్షాలొస్తే అందరి కష్టాలూ గట్టెక్కుతాయి" ఎంతో నిర్మలంగా అన్నాడు డాక్టర్ శ్యామ్.

పేషంట్ల సంఖ్య పెరగడం కోసం వర్షం.

పంటలు పండడం కోసం వర్షం.
వర్షం పడడం కోసం యజ్ఞం.
వర్షమా! కటాక్షించు!! ★